సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,30 జూలై 2024

ఆదిత్య డిగ్రీ కళాశాలలో కేంద్ర ద్రవ్య బడ్జెట్ 2024పై చర్చ

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ద్రవ్య బడ్జెట్ 2024పై చర్చ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో కేంద్ర బడ్జెట్‌పై చర్చ జరిగింది. కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమకాలిక రాజకీయ సామాజిక విషయాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం వుందని తెలిపారు.క్యాంపస్ ఇన్చార్జి మూర్తి గారు ఇటివల ప్రవేశ పెట్టిన కేంద్ర ద్రవ్య బిల్లుపై చర్చలో మంచి ప్రతిభ ప్రదర్శించినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ చార్టర్ అకౌంటెంట్ కే.విజయ బాబు కేంద్ర ద్రవ్య బడ్జెట్ గురించి సమగ్ర విశ్లేషణ చేసి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జరిగిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను అందించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ అలీ, అధ్యాపకులు నరసింహారావు, స్రవంతి, రమణి ,గుల్షన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో కొండవాగులు దాటకుండా హెచ్చరికలు

– పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

– జలపాతాల వద్దకు పర్యాటకులకు అనుమతి లేదు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : భారీ వర్షాల వల్ల గిరిజన ప్రాంతాల్లో కొండవాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. పలుచోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసులు పహారా కాస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధర్, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి ఆదేశాల మేరకు మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.భీమరాజు మారేడుమిల్లి, గుర్తేడు పిఎస్ పరిధిలోని ప్రజలను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. సున్నంపాడు నుండి నూరుపూడి వెళ్లే మార్గంలో ఉన్నటువంటి కొండ వాగు వద్ద, బొడ్లంక కాల్వ వద్ద ఆకుమామిడికోట నుండి పుల్లంగి వెళ్లే మార్గంలో అద్దరివీధి వద్ద ఉన్నటువంటి కాలువ వద్ద తుఫాన్ కారణంగా వచ్చే వరదలకు కాలువలు పొంగిప్రవహిస్తూ ఉండడంతో అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ భీమరాజు తెలిపారు.ఆయాప్రాంతాలలోప్రజలు, దూరం నుండి వచ్చే పర్యాటకులు వరదలు తగ్గుముఖం పట్టే వరకు అత్యవసర సమయంలో తప్పకొండవాగులుదాటవద్దుఅని తెలియజేశారు.

అడ్డతీగల మండలంలో : అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.రవికుమార్ ఆధ్వర్యంలో అడ్డతీగల పోలీసు స్టేషన్ పరిధిలోని పింజరకొండకు వెళ్లే మార్గంలో ఉన్న ఏలేరు కాలువ, పనుకురాతిపాలెం వెళ్లే మార్గంలో ఉన్న కాలువ వద్ద తుఫాన్ కారణంగా వచ్చే వరదలకు కాలువలు పొంగిప్రవహిస్తూ ఉండడంతో అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు వరదలు తగ్గుముఖం పట్టే వరకు కాలువ దాటవద్దు అని, టైర్‌ట్యూబ్‌లు ద్వారా కాలువలు దాటవద్దు అని, ప్రత్యామ్నాయ మార్గాలు వాడుకోవాలని సూచించారు.

మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో :ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకులు సందర్శన నిషేధమని, డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలో పరిధి లోను, మోతుగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలోను చేపల వేట నిలిఎ వేయాలని డొంకరాయి ఎస్సై శివకుమార్ విజ్ఞప్తి చేశారు.

చింతూరు డివిజన్ పరిధిలో : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్, చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా, చింతూరు సిఐ గజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు సీలేరు నది, శబరినదితో పాటూ వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అందువల్ల మోతుగూడెం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ఉన్న సోకులేరు వాగు వద్ద వ్యూ పాయింట్, పోల్లూరు వాటర్ ఫాల్స్ మరియు పుష్ప బ్రిడ్జి వద్ద పర్యాటకుల సందర్శనం నిలిపివేసినట్లు తెలిపారు. సోకులేరు వాగు వద్ద వ్యూ పాయింట్, పోల్లూరు వాటర్ ఫాల్స్ మరియు పుష్ప బ్రిడ్జి వద్ద పాయింట్లు వద్ద పోలీస్ గస్తీ ఏర్పాటు చేయడంతో పాటూ ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీలేరుమరియు శబరి నదులు ఉధృతంగా ప్రవహిస్తునందున చేపల వేట ప్రమాదకరమని అందువల్ల నదుల ఉధృత ప్రవాహం తగ్గేవరకు చేపల వేట చేయవద్దని డొంకరాయి పీస్ పరిధిలో బెంగాలీ క్యాంప్, మర్రిగూడెం,పాలగెడ్డగ్రామాల్లో ఎస్సై శివకుమార్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు.

రంపచోడవరం,దేవీపట్నంమండలాలలో :అల్లూరి సీతారామరాజు జిల్లా, సూపరింటెండెంట్ ఆఫ్‌పోలీస్, అమిత్ బర్ధర్, రంపచోడవరం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగదీష్ అడహల్లి ఆదేశాల మేరకు రంపచోడవరం సర్కిల్‌ఇన్స్పెక్టర్‌వాసా వెంకటేశ్వర రావు రంపచోడవరం దేవిపట్నం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గల ప్రజలను ఉద్దేశించి పలు సూచనలు చేశారు.రంపచోడవరం మండలం ఐ.పోలవరం వాగులు వద్ద ఉన్న టూరిస్ట్ ప్రదేశములకు, పాత సీతపల్లి రోడ్‌లో ఉన్న వాగులు వద్దకు, భూపతిపాలెం ప్రాజెక్ట్ వద్ద ఉన్న టూరిస్ట్ స్పాట్‌లు వద్దకు, దేవీపట్నం మండలంలో గండిపోశమ్మ గుడి వద్దకు, దండంగి గ్రామం వద్ద గోదావరి నది వరదలు ప్రవహిస్తున్నందున తుఫాన్ కారణంగా వచ్చిన వరదలకు కాలువలు పొంగి ప్రవహిస్తూ ఉండడంతో అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగినది. ప్రజలు, యాత్రికులు, టూరిస్టులు వరదలు తగ్గుముఖం పట్టే వరకు అత్యవసర సమయంలో తప్ప కొండ వాగులు, టూరిస్టు ప్రదేశాలు వద్దకు వెళ్ళవద్దు అని సిఐ వెంకటేశ్వరరావు సూచించారు.

ప్రభుత్వ పథకాలకు మహనీయులు పేర్లు అభినందనీయం

కాకినాడ,మేజర్న్యూస్ ప్రతినిధి : సమాజానికి అనేక రకాలుగా సేవలందించిన సమాజ సేవ కులు,శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టడం అభినందనీయమని టీడీపీ కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ పేర్కొన్నారు. విద్యాశాఖ అమలు చేసే పథకాలకు సర్వే పల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్‌కలాం పేర్లను పెట్టినందుకుమంత్రినారాలోకేశ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయనఅభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో అన్ని పథకాలను జగన్ పేరుతో అమలు చేశారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించేవారి పేర్లతో పథకాలకు శ్రీకారం చుట్టడం మంచి పరిణామమనిఆయన పేర్కొన్నారు. ఇలాంటి మంచి నిర్ణయంతీసుకున్నప్రభుత్వానికిఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

కాకినాడ,మేజర్న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌సగిలిఅధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..డీఆర్వో డా.డి.తిప్పేనారక్, జెడ్పీ సీఈవో ఎ.శ్రీరామచంద్రమూర్తి, హౌసింగ్ పీడీ ఎన్.వి.వి.సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, డీఎల్డీవోలు పి.నారాయణ మూర్తి లతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈఅర్జీలను ఆయా శాఖల అధికారులకుసూచిస్తూవాటిపైత్వరితగతినసమగ్రమైన, సంతృప్తి కరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూ రికార్డుల ఆన్‌లైన్, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సధరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన 404 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాఫిర్యాదులపరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను తప్పనిసరిగా గడువులోపుపరిష్కరించాలన్నారు. అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి తగిన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అర్జీల పరిష్కారాల ప్రగతిని ప్రతి శనివారం సమీక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

– జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సోమవారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..రెవెన్యూ,ఎన్నికలు,అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఈవీఎం, వీవీప్యాట్ గోదాములో భద్రపరచడం జరిగిందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పేనాయక్,కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ కె.చిన్నయదొర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడే రాం షా శత జయంతి సభ

కాకినాడ,మేజర్న్యూస్ : సుప్రసిద్ధ సాహితీవేత్త, అభిసారిక దాంపత్య విజ్ఞాన మాసపత్రిక పూర్వ సంపాదకులు రామ్ షా శత జయంతి సభ కాకినాడ రోటరీ సర్వీస్ సెంటర్‌లో 30వ తారీకు మంగళవారం సాయంత్రం నాలుగున్నర గంటల నుండి ఏడున్నర గంటల వరకు జరుగుతుందని ఆయన కుమారులు రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ పూషా తెలిపారు. అయినతో సామాజిక కృషితో సాహిత్యంతో పరిచయం ఉన్న ప్రముఖులు ఈ సభలో ప్రసంగిస్తారని, అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల సచివాలయ పరిధిలోని పాత గుండాల గ్రామంలో అంగన్వాడి కార్యాలయంలో వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యావసర వస్తువులను సోమవారం గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రావి మాధవరావు, గుండాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. గుండాల గ్రామంలో నివసిస్తున్న 113 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి ప్రభుత్వం 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక లీటర్ వంటనూనె ప్యాకెట్ ను ఇవ్వగా ఈ నిత్యవసర సరుకులు ప్రతి లబ్ధిదారునికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట్రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వరద వలన నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వంచే నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర, అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సచివాలయ పోలీస్ శాంతి మరియు సచివాలయ సిబ్బంది, స్థానిక లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

వేధింపులు అవాస్తవం

కాకినాడ,మేజర్న్యూస్ప్రతినిధి : దేవాదాయ శాఖకు చెందిన కాకినాడ రూరల్ఇంద్రపాలెం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయం లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ చోడే రాజు పై ఎలాంటి వేధింపులు లేవని ఆలయ కార్యనిర్వహణ అధికారి జోగా సత్యనారా యణ వెల్లడించారు. తానేదో వేధింపులకు గురి చేసినట్లుగా వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఆయన తెలిపారు. ఈవో సత్యనారాయణ సోమవారం మీడియాతో మాట్లాడారు. రాజు చేసిన ఆరోపణలపై రాష్ట్ర కమిషనర్ శాఖాపరమైన విచారణకు ఆదేశించారని తెలిపారు. జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, కాకినాడ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్ విచారణ చేస్తున్నారు అన్నారు. రాజు విధులకు హాజరు కాడని, అతనికి ఎలాంటి జీతాలు పెండింగ్ కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఇటీవలే బదిలీపై ఆలయానికి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. నెల రోజులు నుంచి ఆయన విధులకు హాజరు కాలేదని, అతను ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిన వెంటనే తాను, తమ అర్చక స్వామి దత్తు ఆలయానికి వెళ్లి పరామర్శించి వచ్చేము అన్నారు. తప్పుడు ఆరోపణలు చేయడం వాస్తవం కాదని,మీడియాకూడావివరణ తీసుకోవాలని సూచించారు.

జనసేనలోకి పెండెం దొరబాబు..



– నియోజకవర్గ జనసేన ఇన్చార్జిగా పెండెం దొరబాబు – ఎమ్మెల్సీగా మర్రెడ్డి శ్రీనివాస్

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన వైపు చూస్తున్నారా... అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. అదే జరిగితే పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా పెండెం దొరబాబును నియమించే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న మర్రెడ్డి శ్రీనివాస్ గత ఎన్నికల్లో అన్నీ తానై వ్యవహరించి అధినేత పవన్ విజయంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో... మర్రెడ్డి శ్రీనివాస్ కు ప్రమోషన్ ఇచ్చి ఎమ్మెల్సీగా నియమించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇదే జరిగితే నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత బలం పుంజుకుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పెండెం దొరబాబు ఇప్పుడు తన రాజకీయ భవిష్యత్తుపై అనుచరులతో సంప్రదింపులు జరుపుతున్నారన్నా వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. వైఎస్ఆర్సిపి పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీ కోసం కష్టపడి పని చేశానని, కానీ గత ఎన్నికల్లో అవమానానికి గురయ్యానని తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. పెండెం దొరబాబును నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తే పవన్ కోరుకున్న సత్వర అభివృద్ధి సాధ్యమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి పై ఇప్పటికే పవన్ కళ్యాణ్ సుదీర్ఘ ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఇన్చార్జిగా ఉన్న మర్రెడ్డి శ్రీనివాస్ ను ఎమ్మెల్సీగా నియమించడం ద్వారా అధికారిక కార్యక్రమాల్లో సైతం జనసేన పార్టీ తరఫున అధికారికంగా పాల్గొనే అవకాశం లభిస్తుంది అన్న ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది.

ఆగస్టు 5 కల్లా అన్న క్యాంటీన్లు సిద్ధం

– 15 నుంచి ప్రారంభానికి సన్నాహాలు – కార్పొరేషన్ కమిషనర్ భావన వెల్లడి

కాకినాడ, మేజర్న్యూస్ : ప్రభుత్వ ఆదేశాలమేరకు ఆగస్టు 15వ తేదీ నుంచి అన్న క్యాంటీన్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ తెలిపారు. సోమవారం ఆమె జగన్నాధపురం అన్నమ్మగాటి సెంటర్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్ పనుల ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో ఐదు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో ఆహారాన్ని అందించే ఈ అన్న క్యాంటీన్లను 15వ తేదీన నుంచి వినియోగంలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఆగస్టు 5వ తేదీ నాటికల్లా అన్న క్యాంటీన్ల కు సంబంధించిన పనులన్నీ పూర్తిచేసి సిద్ధం చేయాలని కోరారు.ఆయా ప్రాంతాలలో పనుల ప్రగతిని పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్పృథ్వీచరణ్,డిఈ లోవరాజు, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఆర్.ఎం.పి. క్లీనిక్స్ ఆకస్మిక తనిఖీ

కాకినాడ,మేజర్న్యూస్ : కాకినాడలో అనధికారంగా నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి. క్లీనిక్స్‌పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.పాండురంగారావు,ఎడి సి.హెచ్.హరిప్రసాద్,నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డిపిఎంవో డా.బి.సురేఖ, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీఎస్‌వో జి.గిరిగణేష్,పోర్టుస్టేషన్ ఎస్సై పి.ఉమామహేశ్వరరావు బృందం కాకినాడలో కంప్లైంట్స్ ఉన్న3ఆర్.ఎం.పి.క్లీనిక్‌లపై మరియువారికి అనుబంధంగా ఉన్న మందులషాపులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించింది.ఈ తనిఖీలో భాగంగా శివ క్లినిక్ – దుమ్ములపేట, కాకినాడ, శ్రీ క్రిష్ణ వేణి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ – సంజయ్ నగర్, కాకినాడ, శ్రీ విజయ దుర్గ ఫస్ట్ ఎయిడ్ సెంటర్–డైరీ ఫార్మ్ సెంటర్, కాకినాడ లను మరియు వారికి అనుబందముగా ఉన్న మెడికల్ షాప్స్ సురేష్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ – దుమ్ములపేట, కాకినాడ, సత్యశ్రీ మెడికల్ స్టోర్స్ ను (గతము లో మూసివేసినది) మరియు ఈ ప్రాంతములో ఉన్న మరియొక మెడికల్ షాప్ వీరభద్ర అండ్ జనరల్ స్టోర్స్ – సంజయ్ నగర్, కాకినాడ లను తనిఖీ చెయ్యడమైనది. ఈ రిపోర్ట్ గవర్నమెంట్ వారికి డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌వారి ద్వారా తగిన చర్యలు కోసం పంపడమైనది.ఈఆర్.ఎం.పి. క్లీనిక్ ను నిర్వహిస్తున్నవారికి తగిన విద్యార్హతలు లేకుండానే వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు. వీరిపై అందిన ఫిర్యాదులు మేరకు ఎ.పి.ఎం.సి.ఇచట్టం ప్రకారం తదుపరి చర్యలు గైకొంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో తెలియజేసారు.జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.జె. నరసింహా నాయక్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్.ఎం.పి. ఇంజక్షన్‌లు చెయ్యడం, సిలైన్ పెట్టడం, అంటిబయోటెక్స్ వాడడము తదితర వైద్యం చేయడము లాంటివాటిని అనధికారంగా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటాము అని హెచ్చ రించటం జరుగుచున్నది. మరియు శస్త్ర చికిత్సల కొరకు అర్హులైన వైద్యులనే సంప్రదించాలని, నాటు వైద్యులను మరియు ఆర్ఎమ్‌పీ లను ఆశ్రయించవద్దని తద్వారా తీవ్ర అనారోగ్య సమస్యలు మరియు ఆ వ్యాధి ముదిరిపోవడం జరుగుతుందని తెలియజేసారు. జిల్లాలో ఎక్కడైన నాటు వైద్యులు పైల్స్, ఫిషర్స్ కొరకు క్లినిక్ గాని వైద్యం గాని నిర్వహించినవారి వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి వ్రాత పూర్వకంగా గాని స్వయంగా గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.

చేత్త సేకరణ పరిష్కార మార్గం ఏర్పాటు చెయ్యాలి

అల్లవరం,మేజర్న్యూస్ : అల్లవరం మండలంలోని మొగలమూరు గ్రామపంచాయతీ పరిధిలోని గత రెండు సంవత్సరాలుగా చిత్త సేకరణ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సోమవారం గ్రామపంచాయతీ సెక్రటరీకి బిజెపి అల్లవరం మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలోని చేత్త సేకరణ పరిష్కార మార్గం ఏర్పాటు చేయాలని భారత జనతా పార్టీ తరపున కోరడమైనది. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడాలా పుల్లయ్య శెట్టి, బాలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కంకిపాటి సోదరులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం, మేజర్న్యూస్ : మాతృవియోగంతో బాధపడుతున్న అల్లవరం మండల సీనియర్ జనసేన పార్టీ నాయకుడు కంకిపాటి వీరబాబు, కంకిపాటి పెద్ద బుజ్జి సోదరులను అమలాపురం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పరామర్శించారు.

అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దొంతుకూరు సత్తిబాబు రాజు, పెచ్చెట్టి చంద్రమౌళి, జనసేన పార్టీ నాయకులు చికిలే చిట్టిబాబు, బొర్రా ఈశ్వరరావు, తోట నరసింహారావు, కె.వి.రాచూరి రాంబాబు, నిచ్చెనకోళ్ళ వెంకటరమణ కంకిపాటి నారాయణమ్మ కు నివాళులర్పించారు.

బండారు టాక్సా? బాబు టాక్సా? ప్రజలకు తెలియాలి

– ధ్వజమెత్తిన చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం, మేజర్ న్యూస్ : జాయింట్ కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ ద్వారా ఇచ్చిన విధివిధానాలను తుంగలోకి తొక్కుతూ కొత్తపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కొత్త దందాకు తెరతీశారని చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రావులపాలెం మండలం రావులపాడు పూరేటివారి చెరువు మార్గంలో ఉన్న ఇసుక స్టాక్ యార్డ్ దగ్గర వై.సి.పి. శ్రేణులు, లారీ ఓనర్లతో కలిసి చిర్ల జగ్గిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆదాయం చేకూరుస్తూ ఇసుక విధానాన్ని అమలు చేసి, వరదల సమయంలో ప్రజలకు అందుబాటులో ఇసుక అందుబాటులో ఉండాలని స్టాక్ యార్డులలో ఇసుకను ఉంచితే ప్రస్తుత ముఖ్యమంత్రి సెల్ఫీల పేరుతో నానా హంగామా చేసి, ఏ విధమైన అవినీతికి పాల్పడకపోయినప్పటికీ జె-టాక్స్ అంటూ హడావిడి చేసారని, ఇప్పుడు మీరు చేస్తున్న బి-టాక్స్ దందా గురించి మేము చెప్పట్లేదని మీ జేబు పత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతిలలోపతాక శీర్షికలలోనే రాస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు, సత్యానందరావు ఇసుక స్టాక్ దగ్గర సెల్ఫీలు దిగితే ఎందుకో



అనుకున్నాం అని, ఆ ఇసుక ఎంత ఉందో చూసి బి-టాక్స్ వసూలు చేసి అమ్మేసుకోడానికి అని ఇప్పుడే అర్థం అవుతుంది అని ఎద్దేవా చేశారు. స్థానికులకు ఇసుక అందుబాటులో ఉండాలని జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం, ముందు వచ్చినవారికి ముందు ఇసుక ఇవ్వాలనే నిబంధనలను పాటించకుండా, ఇసుక లారీకి బిల్లు ఇచ్చేది 4900, కానీ వసూలు చేసేది 11,000 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారని, దీనిలో 6100 పైనే స్థానిక నాయకుల జేబులోకి వెళ్తుంది అని ఆంధ్రజ్యోతి పేపర్‌లోనే రాశారనిఅన్నారు. ఆలమూరు మండలానికి చెందిన ఒక టీడీపీ వీరాభిమాని సాక్ష్యాత్తూ నారా లోకేష్‌కే సామాజిక మాధ్యమాలవేదికగా చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారని అన్నారు. ప్రస్తుత నీటిపారుదల శాఖా మంత్రి ఎన్నికల ప్రచారం సందర్భంగా నీకు 15,000, నీకు 15,000, నీకు 18,000 అంటూ మహిళా సోదరీమణుల దగ్గర ఊదరగొట్టారని, అది అమలులో లేదు కానీ ఇసుక కోసం వచ్చిన లారీల దగ్గర నీ దగ్గర 11,000 నీ దగ్గర 11,000 చొప్పున వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు వచ్చిఈస్టాక్‌యార్డులదగ్గర జరుగుతున్న దందాల గురించి కూడా సెల్ఫీలు తీసుకోవాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న లారీ డ్రైవర్లు మాట్లాడుతూ మేము ఇక్కడికి వచ్చి లారీ లైన్లో పెట్టి 6 రోజులు అయింది అని, ఇప్పటికీ ఇసుక ఇవ్వలేదని, ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని వాపోయారు. ఈరోజు మేము వస్తున్నామని లోడింగ్ ఆపేశారని, ఇదే పరిస్థితి కొనసాగి స్థానికులకు పార్టీల పేరుతో వివక్ష చూపుతూ ఉంటే ఎప్పుడు లోడింగ్ ప్రారంభించినావచ్చిఇక్కడేరిలేనిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు.

వరద నీరు గ్రామాల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలి

– ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం, మేజర్ న్యూస్ : గోడితిప్ప పంచాయతీ చివర గోపాయిలంక గోదావరి వరద నీరు డ్రైన్ లోకి రాకుండా సుయేజ్ నిర్మించాలని, ఇరిగేషన్ శాఖ సూపెరడెంట్ అఫ్ ఇంజినీర్ ను ఆదేశించారు. సోమవారం గోదావరి వరద నీరు సుయేజ్ మరమ్మతులకు గురవడంతో వరద నీరు డ్రైన్‌లోకి వచ్చి గ్రామాల్లోకి వరి పంట పొలాలు మునుగుతున్నాయని అన్నారు. 2023లో సుయేజ్ మరమ్మత్తులకు గురయ్యాయని, అప్పటి నుంచి అప్పటిదాకా ప్రజా ప్రతినిధులు, డ్రైన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల డ్రైన్ నీరు గోదావరి లోకి వెళ్ళవలసి ఉండగా గోదావరి వరద నీరు డ్రైన్ లోకి, గ్రామాల్లోకి వస్తుందని, ఇంత నష్టం జరుగుతున్నా అధికారులు ఏమి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆనందరావు డ్రైన్ అధికారులను ప్రశ్నించారు. మరలా వరద వచ్చేటప్పటికి సుయేజ్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నీటి పారుదలశాఖ మంత్రి నిమ్మల రామానయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్య తీసుకెళ్తానని ప్రజలకు, రైతులకు హామీ ఇచ్చారు. ఈ సుయేజ్ నిర్మాణం విషయం జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టాలని తహసీల్దార్ సునీల్ కుమార్‌ను ఆనందరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు దెందుకూరి సత్తి బాబు రాజు, ఎంపీడీఓ కృష్ణ మోహన్, డ్రైన్ శాఖ అధికారి సునీత, వ్యవసాయశాఖ అధికారి సత్యనారాయణ, టీడీపీ నాయకులు తోట నరసింహరావు, కొల్లు విష్ణుమూర్తి, వేగిరాజు వెంకటరాజు, సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు, ఎంపీటీసీ మౌనిక, ఆర్ఐ దుర్గ శ్రీను, విఆర్ఓ లు, రైతులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలి

– మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పంతం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : మండల అభివృద్ధికి పార్టీలకతీతంగా సర్పంచ్, ఎంపీటీసీ లు సహకరించాలని ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరవు (నానాజీ) కోరారు. సోమవారం మండలం మండల పరిషత్ కార్యాలయంలో రూరల్ మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ బందిలి విరీష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సాధారణ సమావేశంలో మండలంలో సమస్యలు పై వివిధ శాఖల అధికారులు తో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో త్రాగునీటి కి పెద్ద పీట వేయాలన్నారు. పంచాయతీ లకు ఆదాయాన్ని సమకూర్చే విధంగా ఇంటి పన్నుల విషయంలో సంబంధిత కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇళ్ల స్థలాల లేఅవుట్‌లపై హౌసింగ్ అధికారులను సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్‌జిఎస్ పథకంలో కరోన సమయంలో చదును చేసిన లేఅవుట్ ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలపై తగిన చర్యలు తీసుకుని ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని సంబంధిత శాఖల అధికారులను విజ్ఞప్తి చేశారు. తొలుత ఎమ్మెల్యే పంతంను గ్రామాలవారీగా ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అలాగేపంచాయతీ కార్యదర్శులు భారీ గజమాలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రమేష్ నాయుడు, తహసీల్దార్ విజయ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, టీడీపీ కో-కోర్డినేటర్ కటకంశెట్టి బాబీ, జనసేన నాయకులు మాధవరపు తాతాజీ, కరెడ్ల గోవిందు, పుల్ల శ్రీరాములు, పి.జె.చంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ

కొత్తపేట,మేజర్ న్యూస్ : మండలపరిధిలోని వానపల్లి శివారు వరద ముంపు ప్రాంతాలైన నారాయణలంక,సత్తెమ్మ లంకల్లో స్థానిక ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ పర్యటించారు. ముంపు బాధితులను కలసి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. రెండు లంక గ్రామాల్లో 191 వరద బాధితుల కుటుంబాలకు 25 కేజీల బియ్యాన్ని ముందస్తు సాయంగా అందజేశారు. అనంతరం మెడికల్, రెవెన్యూ,ఇరిగేషన్ మరియు పోలీసు అధికారులను అప్రమత్తంగా ఉంటూ,వరద బాధితులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వానపల్లి సర్పంచ్ పల్లి భీమరావు, గనిశెట్టి వీరేశ్, తహశీల్దార్ జి.ఏలీషా, ఆర్.ఐ ఏడుకొండలు, పంచాయితీ కార్యదర్శి వి.వి.రామన్, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు స్వీట్స్, పండ్లు పంపిణీ

కొత్తపేట, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి పోషన్ కార్యక్రమంలో భాగంగా జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తపేట బాయ్స్ హై స్కూల్‌లో విద్యార్థులకు స్వీట్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం ఆర్.రామకృష్ణ మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ కార్యక్రమం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రోజూ ఏర్పాటు చేసే భోజనం కాకుండా డోనర్స్‌తో స్వీట్స్, పండ్లు ఇవ్వమని కోరగా కొత్తపేట కు చెందిన జితేంద్ర సేవా ఫౌండేషన్ స్పందించి 380 మంది విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ మట్టపర్తి జితేంద్ర కుమార్,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్,సేవా ఫౌండేషన్ సభ్యులు గంగుమళ్ళ రాజు,బొక్కా కిరణ్ బాబు,షేక్ అబ్దుల్ సత్తార్,బి.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

నియామకాల ఉత్తర్వులు జారీ

కాకినాడ, మేజర్ న్యూస్ : పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్ జి.మురళీ కృష్ణ గారి ఆదేశాల మేరకు జెఎన్‌టియుకె యూనివర్శిటీ రిజిస్ట్రార్ మరియు అధికారులను పలు విభాగాలలో నియమిస్తూ ఉత్తుర్వులు జారీ చేశారు. యుసిఇకె మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.వి.రవీంద్రనాథ్‌ను ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా నియమించారు. ప్రొ.వి.రవీంద్రనాథ్ గతంలో అడ్మిషన్స్ డైరెక్టర్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డి)గా విధులు నిర్వర్తించారు. అదేవిధంగా జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.జి.యేసురత్నం ఇన్‌ఛార్జి డైరెక్టర్, అకడమిక్ ఆడిట్ (డిఏఏ)గాను, యుసిఇకె ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ డా.జి.పద్మజారాణి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ (డిఇ)గాను, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.బి.బాలకృష్ణ ఇన్‌ఛార్జి డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్ (డిఏపి)గాను, యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.స్వర్ణకుమారి ఫారన్ యూనివర్శిటీస్ రిలేషన్స్ (ఎఫ్‌యుఆర్) ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గాను, ఐక్యూఏసి డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.ఎన్.బాలాజీ లీగల్ & ప్రభుత్వ వ్యవహారాలు ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గాను, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ ఐక్యూఏసి ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గాను, గ్రీన్ ఇనీషియేటివ్స్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.కె.పద్మప్రియ ఫార్మశీ కోర్సుల ఇన్‌ఛార్జి స్పెషల్ ఆఫీసర్‌గాను నియమితులయ్యారు. అలూమ్ని రిలేషన్స్ స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.ఎన్.మోహన్‌రావు యుసిఇకె ప్రిన్సిపాల్‌గాను, ఫార్మశీ కోర్సుల స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులును యుసిఇకె మ్యాథమెటిక్స్ విభాగాధిపతిగాను, యుసిఇకె కెమిస్ట్రీ విభాగాధిపతిగా విధులు నిర్వర్తిస్తున్న డా.ఎస్.సత్యవేణిను యుసిఇకె ఫిజిక్స్ విభాగాధిపతిగా నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా నియమితులైన ప్రొ.వి.రవీంద్రనాథ్‌ను మరియు ఇన్‌ఛార్జి డైరెక్టర్‌లను రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, యూనివర్శిటీ అధికారులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రొ.ఎల్.సుమలత సుమారు మూడు సంవత్సరాలుగా యూనివర్శిటీకి చేసిన సేవలను గుర్తిస్తూ కొనియాడారు.

సమస్యలు సత్వరం పరిష్కరించండి

– అధికారులకు కమిషనర్ ఆదేశం

కాకినాడ, మేజర్న్యూస్ : ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమంగా ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని, అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఇంజనీరింగ్,ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాలకు సంబంధించి 17మంది ఫోన్ ద్వారా సమస్యలు విన్నవించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ భావన అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా నరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా ప్రజల నుంచి కమిషనర్ వినతులు స్వీకరించారు. వివిధ అంశాలపై ప్రజలు ఇచ్చిన వినతులను స్వయంగా తీసుకొని వాటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. ఆర్థికపరమైన అంశాల మినహా మిగిలిన ప్రతిఒక్క సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కారమైన సమస్యలకు సంబంధించి సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం కూడా ఇవ్వాలన్నారు. ఆయా దరఖాస్తుల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ హరిదాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, పలువురు డిఇ లు, ఏఈ లు, సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

చనిపోతానని అనుకున్నా... ప్రభుత్వ సాయంతో స్వదేశానికి వచ్చా..

– స్వగ్రామానికి చేరుకున్న వీరేంద్ర కుమార్

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తన కుటుంబాన్ని ఆదుకొనేందుకు గల్ఫ్ వెళ్లి ఏజంట్ చేసిన మోసం వల్ల చావు అంచులవరకు వెళ్లి ప్రభుత్వ సాయంతో క్షేమంగా స్వగ్రామానికి చేరుకున్నాడు వీరేంద్రకుమార్. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే అంబాజీపేట మండలం ఇసుకపుడి శివారు మెరక పేటకు చెందిన సరెళ్ల వీరేంద్ర కుమార్ ఈ నెల పదో తేదీన జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన ఖత్తర్ వెళ్ళాడు. వంట పని నిమిత్తం ఖత్తర్ వెళ్లిన తాను, హైదరాబాద్‌లో ఉన్న ఏజెంట్ హర్షద్ చేసిన మోసం వల్ల అక్కడి నుండి సౌదీ అరేబియాకు ఒంటెల కాపరిగా పంపబడ్డానాని, వెళ్లిన రెండు రోజులకే అక్కడ దారుణాతిదారుణమైన పరిస్థితులలో జీవనాన్ని కొనసాగించానని వీరేంద్ర కుమార్ తెలిపాడు. సౌదీలో ఉన్న కపిల్ అనే షేక్ వద్ద తనతోపాటు ఆ ఎడారిలో ఇథియోపియానికి చెందిన ముగ్గురు బీహార్ చెందిన మరో వ్యక్తి పనిచేస్తున్నారని, వాళ్ళ సహాయంతో కుటుంబసభ్యులకు వీడియో కాల్ చేశానని పేర్కొన్నాడు. ఈ నెల 12వ తేదీన అరబ్ షేక్ కపిల్ రావడంతో తాను రక్తపు వాంతులతో బాధపడుతున్నానని చనిపోయేలా ఉన్నానని, దయచేసి తనను పంపించి వేయాలని ఎంత వేడుకున్నా కనికరంచలేదని ఎంతో ఆవేదనతో వీరేంద్ర కుమార్ చెప్పాడు. ఒంటెల కాపరిగా ఉన్న బీహార్ వ్యక్తికి గాయం కావడంతో అతనికి సాయంగా ఆస్పత్రికి అరబ్ షేక్ కపిల్ తీసుకువెళ్లాడే కానీ, తనకు కనీస వైద్య సేవలను అందించలేదని గద్గదస్వరంతో చెప్పాడు. ఎలాంటి పరిస్థితులలో ఉన్నా ఏమాత్రం కనికరం లేకుండా పని చేయవలసిందేనని లేకుంటే వేరే ప్రదేశంలో ఉన్న 300 ఒంటెల కాపలాకు పంపిస్తానని చెప్పడంతో తనకు చావుతప్పదని భావిస్తూ అనునిమిషం కుటుంబసభ్యులను తలచుకుంటూ ఒంటెల కాపరిగా విధులు నిర్వహించానని చెప్పాడు. ఈ నెల 16న తన స్నేహితులకు మరోసారి సమాచారాన్ని వీడియో ద్వారా పంపానని, వారు రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్‌కు పంపడంతో ఆయన సౌదీలో ఉన్న ఎన్నారైలకు ఫోన్ చేశారన్నారు. సౌదీలో ఉన్న ఎన్నారైలు రాధాకృష్ణ తదితరులు ప్రత్యేకంగా తన యొక్క నెంబరు తీసుకొని తనతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, భారత్‌కు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారన్నారు. ఎన్. ఆర్.ఐ లు సౌదీ అధికారులతో కలిసి అరబ్ షేక్ కపిల్‌తో మాట్లాడటంతో తనను భారత్ పంపెందుకు కపిల్ అంగీకరించాడని వీరేంద్ర వివరించాడు. ఎన్నారైలు సుమారు 5 వేల రియాల్స్ (రూ.1.20 లక్షలు) వెచ్చించి తనకు టికెట్ కొని పంపించేందుకు ఎంతో సాయం చేశారన్నారు. ప్రభుత్వం, ఎన్నారై లు చేసిన సాయం వల్లే తాను ఈ నెల 26న హైదరాబాద్ చేరుకున్నానని, అక్కడ ఉన్న తన సోదరి కుటుంబ సభ్యుల సాయంతో వైద్య పరీక్షలు నిర్వహించుకొన్న అనంతరం సోమవారం స్వగ్రామానికి వచ్చానని వీరేంద్ర వివరించారు. వీరేంద్ర స్వగ్రామానికి చేరుకోవడంతో తండ్రి సత్తిరాజు, తల్లి మరియమ్మ, సోదరుడు రవికుమార్‌లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

డా. అంబేద్కర్ మెడికల్ ఎయిడ్ స్కీంపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహా నాయక్

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ అదేసానుసారం కాకినాడ జిల్లాలో డా. అంబేద్కర్ మెడికల్ ఎయిడ్ స్కీం మార్పు చేసిన పథకం గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె.నరసింహా నాయక్ ప్రోగ్రాం ఆఫీసర్‌ల సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకాన్ని జిల్లాలోని అర్హులైన ఎస్.సి. మరియు ఎస్.టి. వర్గానికి చెందిన వ్యాధిగ్రస్తులకు వార్షిక ఆదాయం సాలీనా సుమారు మూడు (3) లక్షలు దాటకుండా వున్నవారు ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో (కిడ్నీ, గుండె, కాలేయం, మెదడు, కేన్సర్ మరియు ప్రాణాంతక వ్యాధులలో అవయవాల మార్పిడి మరియు వెన్నుముక శస్త్ర చికిత్సలకు సంబంధించి వ్యాధిగ్రస్తులకు ఈ పథకం గురుంచి విస్తృతంగా ప్రచారం చెయ్యాలని ఆదేశించారు. కావున అర్హులైన వ్యాధిగ్రస్తులు ఈ పథకం గురుంచి తెలుసుకొని లబ్ది పొందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.జె. నరసింహా నాయక్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

పోలవరం ప్రాజెక్ట్ కూనవరం ప్రజల పాలిట శాపం

కూనవరం, మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కాపరి డ్యాం నిర్మించిన తరువాత ప్రతి సంవత్సరం కూనవరం జలదిగ్బంధంలో నెలరోజులపాటు ఉంటుంది గతంలో 1953 1986 1990 సంవత్సరాలలో భారీ వరదలు సంభవించి ఈ ప్రాంత ప్రజలను భయభ్రాంతులను చేశాయి భద్రాచలం వరద కాపర్ డ్యాం నిర్మించక ముందు కూనవరం రీడింగ్ పది అడుగులు తక్కువగా ఉండేది కాపర డ్యామ్ నిర్మించిన తర్వాత భద్రాచలం కంటే కూనవరం వరద రీడింగ్ అధికంగా ఉంటుంది ఈ ప్రాంతంలో జూలై ఆగస్టు నెలలో రవాణా సౌకర్యాలు నిత్యవసర వస్తువులు దీర్ఘకాలిక వ్యాధికి సంబంధించి మందులు లేక ఇబ్బందులు పడుతున్నారు ఈ ప్రాంత ప్రజలకు వరద సాయంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్మాణానికి సంబంధించి స్ట్రక్చర్ వేల్యూ వెంటనే ఇప్పించి పునరావాస కేంద్రాలకు తరలించి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని ప్రజల కోరుతున్నారు పోలవరం రాష్ట్రానికి జీవనాడి కూనవరానికి మాత్రం శా తీర్గా మారింది ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో కలసి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు ఇటీవల జరిగిన శాసనసభ సమావేశంలో రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి తమ ప్రసంగంలో పోలవరం నిర్వాసితుల స్థితిగతులను తమకున్న కొద్దిపాటి సమయంలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చింది పోలవరం నిర్వాసితుల గురించి మంచిగా ఆలోచించే ఎమ్మెల్యే గారు ఈ ప్రాంత ప్రజల కష్టాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

డొక్కా సీతమ్మ శిక్ష సప్తాహ మధ్యాహ్న బడి భోజన పథకం ప్రారంభం

పెరవలి,మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ శిక్ష సప్తహా మధ్యాహ్న బడి భోజన పథకం మొదటిరోజు సందర్భంగా మల్లేశ్వరంగ్రామంలో జడ్పీహెచ్ హైస్కూల్లో పెరవలి మండల విద్యాశాఖ అధికారి బొబ్బిలి స్వరూప్ అధ్యక్షతన మల్లేశ్వరం ఎంపీటీసీ సభ్యురాలు కోటిపల్లి దేవికారాణి ఆధ్వర్యంలో జూలై 29వ తేదీ సోమవారం పిల్లలం దరికీ మధ్యాహ్న భోజనంలో స్వీట్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ వేమన నాగలక్ష్మి, గ్రామ జనసేన అధ్యక్షులు మేడిచర్ల భాస్కర్ శివకుమార్, పోతు మారుతి, వేమన సాయి గారు, మేడిచర్ల పవన్, కోటిపల్లి వెంకట రామారావు, కోటిపల్లి సాంబమూర్తి, కోటిపల్లి శ్రీనివాస్ రంగినీడిసుబ్బారావు, మద్దూరిపాపయ్య,తానంకి సత్తిరాజు, దాసరి సత్తిబాబు, తానంకి భాగ్యరాజు,మండేపూడి పవన్, కోటిపల్లి వేణు, కోటిపల్లి దుర్గారావుతో పాటు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

శబరి బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని శవం

కూనవరం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కూనవరం శబరి బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని శవం కనిపించింది. కూనవరం ఎస్సై శ్రీనివాసరావు శవాన్ని ప్రోక్లైన్ ద్వారా బయటికి తీయించి గుర్తుతెలియని శవంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్త

శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,27,20,345లు

అన్నవరం,మేజర్న్యూస్:కాకినాడజిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో హుండీలు లెక్కింపు నిర్వహించగా శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,27,20,345 లు (ఒక కోటి ఇరవై ఏడు లక్షల యిరవై వేల మూడు వందల నలభై ఐదు రూపాయలు); యూఎస్ఏ డాలర్లు 332; సింగపూర్ డాలర్స్ 12; కువైట్ డిన్నర్స్ 26; యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సెంట్రల్ బ్యాంక్ దైర్హమ్స్ 5; ఆస్ట్రేలియా డాలర్స్ 10; న్యూజిలాండ్ డాలర్స్ 40; క్యూటర్ సెంట్రల్ బ్యాంక్ రాయల్స్ 55; ఒమన్ బైస 100; యూరో యూరోస్ 5; బంగారం 175 గ్రాముల 200 మిల్లీగ్రామ్స్; వెండి 665 గ్రాములు లభ్యమయ్యాయని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.రామచంద్ర మోహన్, దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, వ్రత పురోహితులు, అర్చకులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం చేసిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్ర పురం మండలం ఆదివారపుపేటలో అల్లకృష్ణంరాజు కిడ్నీవ్యాధితో 8నెలలుగా బాధపడుతున్నాను అని బాధితుడు మంత్రి శుభాష్ విన్నపించుకోవడంతో వెంటనే స్పందించి న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మానవత్వాన్ని ప్రజలు అభినందించారు.

వరల్డ్ రోబోట్ ఒలింపియాడ్‌లో సత్తా చాటిన లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

- గోల్డ్‌మెడల్ కైవసం చేసుకున్న శేషు రిషిత్ రెడ్డి, సత్యశ్రీ పార్వతి, ఇయాన్ ఆడమ్ బరె

కాకినాడ,మేజర్న్యూస్ : హైదరాబాద్ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన వరల్డ్ రోబోట్ ఒలింపియాడ్ ఛాలెంజ్‌లో జాతీయస్థాయిలో వివిధ ప్రాంతాల నుండి 200 టీమ్స్ పాల్గొనగా లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు డీన్ రోబోటిక్స్ సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో శేషు రిషిత్ రెడ్డి (గ్రేడ్ 8), సత్యశ్రీ పార్వతి (గ్రేడ్ 6) మరియు ఇయాన్ ఆడమ్ బరే (గ్రేడ్ 6) టీమ్ 113 అత్యధిక పాయింట్లు సాధించి మొదటిస్థానం కైవసం చేసుకుని, బంగారు పతకం గెలుచుకునినేరుగా జాతీయస్థాయి లో ఢిల్లీలో జరిగే పోటీకి ఎంపికయ్యారు. ఈ పోటీలో హైదరాబాద్ రీజియన్ నుండి 100 పాయింట్లతో 2జట్లు, 113 అత్యధిక పాయింట్లు సాధించి నేరుగా జాతీయస్థాయి పోటీకి ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికై, స్వర్ణ పతకం సాధించిన ఏకైక జట్టు లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థు లు. భారతదేశంలో జైపూర్,హైదరాబాద్ మరియు బెంగుళూరులో జరిగిన పోటీలలో 200 టీమ్స్‌లో పాల్గొనగా అందులో 113 అత్యధిక పాయింట్లు సాధించి'లక్ష్య'విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారు. తదుపరి జాతీయస్థాయి పోటీలో ఢిల్లీలో జరుగనున్నాయని తెలియజేసారు.

ఈ సందర్భముగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ నల్లమిల్లి

శేషారెడ్డి మాట్లాడుతూ 200 టీమ్స్ అత్యధిక పాయింట్స్ సాధించి స్వర్ణ పతకం గెలుచుకున్నందుకు రోబోటిక్ డీన్ సిద్ధార్థ రెడ్డిని, విద్యార్థులను అభినందించారు.లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎకడమిక్స్‌లోనే కాకుండా ఎక్స్‌ట్రా కర్రికులమ్ యాక్టివిటీస్‌లో కూడా పాల్గొని జాతీయస్థాయిలో నిలిచేలా తయారు చేస్తున్నందుకు ప్రిన్సిపాల్ వందనా బొహరాని, అధ్యాపకబందాన్ని అభినందించారు. ఈ సందర్భముగా లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ డైరక్టర్ డాక్టర్ సుగుణరెడ్డి మాట్లాడుతూ రోబోటిక్ డీన్‌సిద్ధార్థరెడ్డికి,విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తూ 113 అత్యధిక పాయింట్స్ సాధించి, జాతీయస్థాయి పోటీకి ఎంపికైనందుకు కొనియాడారు. లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో రోబోటిక్స్ ప్రత్యేకమైన అధునాతనరీతిలో ల్యాబ్‌ను ఏర్పాటుచేయడం జరిగిందని తెలియజేసారు. ప్రస్తుత ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్&రోబోటిక్స్‌కి ప్రాధాన్యత ఎక్కువగా ఉందని, అన్ని రంగాలలో కూడా టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందిందని మరియు ప్రపంచ భవిష్యత్తు, టెక్నాలజీ మీదే ఆధారపడి ఉందని, దానికి తగినవిధంగా విద్యార్థులను చిన్న తరగతుల నుండే వారికి సాంకేతిక పరిజ్ఞానంపై ఎక్కువ అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేసారు. లక్ష్య విద్యార్థులు కేవలం ఎకడమిక్స్‌లోనే కాకుండా ఇతర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనిలక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ జాతీయస్థాయిలో ఎంపిక అయినందుకు ప్రిన్సిపల్, మరియు అధ్యాపకేతర బృందానికి అభినందనలు తెలియజేసారు.

లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి వందనా బొహరా తమ స్కూల్ జాతీయస్థాయిలో ఎంపిక అయినందుకు రోబోటిక్ డీన్ సిద్ధార్థ రెడ్డికి, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ తమ విద్యార్థులకు మరింత ప్రావీణ్యం పొందేవిధంగా ట్రైనింగ్ ఇస్తామని జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో లక్ష్య విద్యార్థులు గెలుపొందేవిధంగా తర్ఫీదు ఇస్తామని తెలియజేసారు.

విఆర్ పురం మండలంలో కలెక్టర్ పర్యటన

కూనవరం, మేజర్ న్యూస్ : విఆర్ పురం మండలంలోని శ్రీరామగిరి సీతంపేట వరద బాధితులను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సోమవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులు తార్పాలిన్స్ కిరోసిన్ రెండో దఫా కూరగాయలు సరఫరా చేయాలని కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు కోరారు. సానుకూలంగా స్పందించారు కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ సీఐ కూనవరం ఎస్సై విఆర్ పురం తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ పేరు ప్రకటించడంపై హర్షం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరును పెట్టడం పట్ల అంబాజీపేట విశ్వహిందూ పరిషత్ మండలశాఖ ధర్మ ప్రచారక్ అధ్యక్షుడు కడలి వెంకటేశ్వరరావుతో పాటు పరిషత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన డొక్కా సీతమ్మ ఎంతోమంది అన్నార్తులకు ఆకలి తీర్చారని, ఆమె పెరు పెట్టడం అభినందనీయమన్నారు.

సహజ కవి పొలమూరి వెంకట్‌కు సన్మానం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : 137వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో భాగంగా ఈ నెల 28న కాకినాడలో పీఆర్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక సహజ కవి పొలమూరి వెంకట్ ను ఘనంగా సత్కరించారు. కవి సమ్మేళనంలో వెంకట్ తన ప్రతిభతో అందరిని ఆకట్టుకుని అందరి మన్ననలు పొందాడు. ప్రముఖ కవులు, రచయితలు, కళాకారుల సమక్షంలో కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, నన్నయ్య యూనివర్శిటి సహాయ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, కొల్లి రామావతి, జి.ఈశ్వరి భూషణం, భూపతి సుమశ్రీ తదితరులు పాల్గొన్నారని వెంకట్ వివరించారు.

వరద బాధిత కుటుంబాలకు ఆహార పొట్లాలు పంపిణీ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : వరద ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను సోమవారం పంపిణీ చేశారు. ముంపునకు గురైన నందంపూడి శివారు బొంతువారిపేట, రజకపేటలలో సోమవారం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ముంపు బారీన పడిన కుటుంబాలకు ఆహారం అందించారు. కార్యక్రమంలో సుంకర బాలాజీ, అరిగెల సూరిబాబు, కొప్పినీడి సాయిసూర్య, పితాని వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు చెత్త తొలగింపు కార్యక్రమం : కమిషనర్

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మున్సిపాలిటీలో పారిశు ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సోమవారం వేగవంతం చేశారు. పట్టణంలో చెత్త కుప్పలను తొలగించాలని ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులపై మున్సిపల్ కమిషనర్ జె రామారావు స్పందించారు. సోమవారం ఉదయమే సిబ్బంది చే స్థానిక బ్రాహ్మణ అగ్రహారం ప్రాంతంలో గత 10రోజులుగా ఉన్న చెత్త కుప్పలను తొలగించి అక్కడ బ్లీచింగ్ చల్లి శుభ్రపరిచారు. అలాగే అమ్మణమ్మ కాలనీరోడ్డులోనిచెత్తకుప్పలనుజేసిబి సహాయం తో తొలగించే చర్యలు చేపట్టారు. కాగా ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బడుగు శ్రీకాంత్‌తో కలసి అమ్మణమ్మ కాలనీ రోడ్డును, కాలానీలోనూ పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలుఅపార్టుమెంటులమధ్య పేరుకు పోయిన చెత్తను,పిచ్చి మొక్కలను చూపించి వాటిని తొలగించాలని కమిషనర్‌కు విన్నవించారు.కాగా కాలానీకి వెళ్లే మార్గమో డ్రెయిన్‌పై స్లాబ్ వేసి స్లోప్ ఏర్పాటు చేయకుండా వదిలిపెట్టగా దానిని వెంటనే పూర్తి చెయ్యనున్నట్టు కమిషనర్ చెప్పారు.

కాగా పట్టణ పరిధిలో ఎక్కడ చెత్త ఉన్నా గుర్తించి వెంటనే వాటిని తొలగించే విధంగా సానిటరీ మేస్త్రీలను ఆదేశించినట్టు ఆయన చెప్పారు. ఎప్పటికప్పుడు పట్టణంలో ఎక్కడ చెత్తకుప్పలు ఉన్నా వాటిని తొలగించే పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఇలా ఉండగా గత 10 రోజులుగా ఇబ్బందికరంగా ఉన్న చెత్త కుప్పలను తొలగించి చర్యలు చేపట్టిన అధికారులకు ఆయా ప్రాంతాల ప్రజకు అభినందనలు తెలిపారు.

మాజీ కౌన్సిలర్ ఆత్మహత్య

సామర్లకోట, మేజర్ న్యూస్ : భార్యా భర్తల మధ్య ఘర్షణతో మాజీ కౌన్సిలర్ గోపి దుర్గాభవానీ ఆత్మహత్య చేసుకున్న ఘటన సామర్లకోటలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సామర్లకోట పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రస్తుతం 7 వార్డుకు చెందిన గోపి దుర్గాభవానీ (35) ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందింది. బార్య,భర్తల ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి చిన్న పాటి ఘర్షణ చోటుచేసుకుంది. దానితో మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కుమార్తె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధవళేశ్వరం వద్ద ఓఎన్‌జిసి సహాయంతో నీటి ప్రవాహ నిర్వహణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా కలెక్టరేట్ నుండి వచ్చిన అభ్యర్థనకు ప్రతిస్పందనగా ఓఎన్జిసి సంస్థ రాజమండ్రి అసెట్, సాయిబాబా దేవాలయం, ధవళేశ్వరం లోని లోతట్టు ప్రాంతంలో నీటి ప్రవాహ ఇబ్బందులను పరిష్కరించడానికి వనరులను వేగంగా సమీకరించింది. వనరులలో నర్సాపూర్ ప్రాంతం నుండి ఒక మొబైల్ ఎయిర్ కంప్రెసర్ దాని రిగ్ ఆపరేషన్ లలో ఒకదాని నుండి హై డిశ్చార్జ్ పంప్‌ను అందుబాటులో సమకూ ర్చింది. లాగింగ్ సైట్‌ల నుండి నీటిని సురక్షితంగా మరియు సమర్థవంతంగా తరలించేందుకు ఒఎన్‌జిసి బృందం కూడా వాటర్ లాగింగ్ సైట్‌ల వద్ద ఉంచబడింది. అధునాతన పరికరాలు, ముఖ్యంగా హై-డిశ్చార్జ్ పంప్, డ్రైనేజీ ప్రక్రియను గణనీయంగా వేగవంతం చేయడం ద్వారా కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా ఈడి అసెట్ మేనేజర్ శాంతను దాస్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన సంస్థగా ఓఎన్జిసి రాజమండ్రి అసెట్ పూర్తిగా కట్టుబడి ఉందని, సమాజ భద్రత శ్రేయస్సును నిర్ధారించడంలో రాష్ట్ర సంస్థలకు సహాయం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం యొక్క వేగవంతమైన చర్య మరియు వినియోగం స్థానిక పరిపాలన యొక్క పిలుపుకు ప్రతిస్పందించడానికి ఓఎన్జిసి యొక్క సంసిద్ధతను నొక్కి చెబుతుందని తెలిపారు.

నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 29 అర్జీలు స్వీకరణ

- మున్సిపల్ కమిషనర్ కేతన్ గర్గ్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'కు శ్రీకారం చుటిందని నగరపాలక నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ కేతన్ గర్గ్అన్నారు.సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమంలోప్రజలనుంచినగరపాలక నగరపాలక సంస్థ కమీషనర్ ప్రజల నుంచి 29 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కేతన్ గర్గ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పరిష్కారము చెయ్యాలని ఆదేశించడం జరిగిందన్నారు.

-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు:టిడ్కో గ్రహాలు, పారిశుధ్యం,పెన్షన్‌లు,డ్రైనేజి, మురుగు నీరు,ఇంటి పన్ను, వీధిలైట్స్ తదితర సమస్యలుపై అర్జీదారులనుంచిఫిర్యాదులు అందాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోమునిసిపల్ అదనపు కమీషనర్ పి.యం సత్యవేణి, సూపర్నెంట్ఇంజనీర్‌జి పాండురంగా రావు,సిటీప్లానర్‌జి.వి.ఎస్.ఎన్.మూర్తి,వార్డు సెక్రటరీలుపాల్గొన్నారు.

ఈవోల ఆత్మస్థైర్యం దెబ్బతీయవద్దు

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : దేవాదాయ శాఖలో నిబంధనల ప్రకారం కార్యనిర్వహణ అధికారులు పనిచేస్తారని ఆ శాఖ ఈవోల సంఘం ప్రకటించింది. ఈవో వేధింపుతో ఉద్యోగికి గుండెపోటు అంటూ కాకినాడ రూరల్ ఇంద్రపాలెం సుబ్రహ్మణ్యస్వామి ఆలయ కార్యనిర్వహణఅధికారి జె.సత్యనారాయణ పై చేస్తున్న ఆరోపణలు ఖండిస్తూ సోమవారం ఈవోల సంఘం ప్రతినిధులు ఆలయంలో సమావేశం అయ్యారు. ఈ ఏడాది జూన్ 27వ తేదీ నుంచి ఆలయ ఈవోగా సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారన్నారు. అయితే ఈ ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చోడే రాజు 29వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి అంటే ఈవో బాధ్యతలు చేపట్టిన మూడో రోజు నుంచే ఎటువంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు అయ్యారని వారు ఆరోపించారు. రాజు మద్యానికి బానిసై ఉన్నందున అతను ఆరోగ్యం దెబ్బతిందన్న విషయాన్ని గతంలో అతనే అంగీకరించడం జరిగిందని తెలిపారు. రాజును ఈవో వేధింపులకు గురిచేస్తే ఆ శాఖకు చెందిన ఇన్స్పెక్టర్, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్, జాయింట్ కమిషనర్, అడిషనల్ కమిషనర్, కమిషనర్ ఇలా ఇంతమంది ఉన్నతాధికారులకు ఎందుకు చెప్పలేదని వారు ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేసి ఈవో పరువు తీయడం మంచిది కాదని వారు రాజు కుటుంబసభ్యులకు హితవు పలికారు. రాజు చేసిన ఆరోపణలపై జిల్లా దేవాదాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం 27వ తేదీనే ఆలయానికి విచ్చేసి విచారణ జరిపారని, కమీషనర్‌కు నివేదిక ఇచ్చారని ఈవోల సంఘం ప్రతినిధులు తెలిపారు. నివేదిక కమిషనర్ వద్ద ఉండగా మళ్లీ ఆరోపణ చేయడాన్ని ఎలా చూడాలని వారు ప్రశ్నించారు. రాజు ఎప్పటినుంచి విధులకు గైర్హాజర్ అయింది కార్యాలయంలోని అటెండెన్స్ రిజిస్టర్ చూస్తే తెలుస్తుందని తెలిపారు. ఈఓ ల సంఘం ప్రతినిధులు టి.వి. సూర్యనారాయణ, బి.వి.ఆర్. చౌదరి, యర్రా వెంకటేశ్వరరావు, ఆర్.రాజేశ్వర్రావు, జి.శివబాబు, సోమరాజు, ఎం.మురళి వీరభద్రరావు, డి.శ్రీనివాసరావు, వడ్డాది సత్తిబాబు, కృష్ణారెడ్డి, బళ్ల నీలకంఠం, అర్చక సంఘం ప్రతినిధులు దత్తు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పారిశుధ్య పనులు, డ్రైనేజీలు పూడికతీత పనులకు అత్యంత ప్రాధాన్యత

- లాలాచెరువు వాంబే కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న త్రాగునీటి పైపులైనుకు శంకుస్థాపన - సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులకు, డ్రైనేజీలు డీసిల్టేషన్ పనులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతిరోజు నిర్వహించాలని నగర శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగరపాలక సంస్థ అధికారులు సూచించారు. సోమవారం స్థానిక లాలాచెరువు వాంబే కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న త్రాగునీటి పైపులైన్‌కు శాసనసభ్యులు స్థానిక నాయకులు అధికారులతో కలిసి పైప్ లైన్ శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమహే ంద్రవరం నగరంలోని లాలాచెరువు వాంబే కాలనీ ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా త్రాగు నీటి పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.

ఈ పైప్ లైన్ నిర్మాణం వలన వాంబే కాలనీలోని అన్ని బ్లాక్ లలో నివసిస్తున్న కుటుంబాలకు త్రాగునీటి పైప్ లైన్ కనెక్షన్ త్రాగునీటిని సరఫరా చేయటం జరుగుతుందన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతిరోజు పక్కాగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా డ్రైనేజీల్లోని చెత్త చెదారం పూడికతీతను క్రమం తప్పకుండా ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది తీసివేయాలని ఆ దిశగా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ ద్వారా పై నుంచి వచ్చే మురుగునీరు అంతర్గత రహదారులు మీదికి, ఇళ్లల్లోనికి చొరబడకుండా డ్రైనేజీ పారుదల సక్రమంగా ఉండేలా చూడాలన్నారు . నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులు వారి విధుల్లో భాగంగా డ్రైనేజీ, శానిటేషన్‌కు అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ అధికారులతో ఈ అంశంపై సమీక్షలు నిర్వహించామన్నారు. నగర అభివృద్ధిలో చేపట్టే ప్రతి పనిని నగరపాలక సంస్థ అధికారులు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో చేయటం జరుగుతుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వెంట స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం,ఆర్డీవో కార్యాలయ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏడు అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వొచ్చే అర్జీలను త్వరితగతిన నాణ్యతతో కూడిన పరిష్కరించాలని రెవిన్యూ డివిజనల్ అధికారిణి ఎ.చైత్ర వర్షిణి అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో ఎ.చైత్ర వర్షిణి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎ. చైత్ర వర్షిణి ప్రజల నుంచి వచ్చిన ఏడు అర్జీలను స్వీకరించారు. ఈరోజు బోర్ లైన్, పింఛను, భూ సర్వే, షాప్స్, కుటుంబ కలహాలు, పారిశుధ్యంతదితర అంశాలకు సంబంధిచి ఏడుగురు నుంచి అర్జీలను స్వీకరించా మన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి దరఖాస్తు తాత్సారం చేయకుండా త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మునిసిపల్ కార్పొరేషన్, డివిజనల్ పంచాయతీ అధికారి, ఐసిడిఎస్ సివిల్ సప్లైస్, బిసి వెల్ఫేర్, ఏపీఎస్ఆర్టీసీ, హౌసింగ్, ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూఎస్, ఫైర్, సాంఘిక సంక్షేమ, వైద్య, ఆరోగ్య, లేబర్, పశుసంవర్ధక, పరిశ్రమలు, డాక్టర్ ఎన్టార్ ఆరోగ్యశ్రీ తదితర డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవిఎమ్ గోడౌన్ పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మాస వారి తనిఖీల్లో భాగంగా ఈ వి ఎమ్ లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఎఫ్ సిఐ గోడౌన్‌లో ఉన్న ఈవిఎమ్ గోడౌన్‌ను కలెక్టర్ , రాజమండ్రీ ఆర్డీఓలు సందర్శించడం జరిగింది.

ఈ సంధర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ప్రతి నెలా ఈవిఎమ్ గోడౌన్ సందర్శించి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలైన బ్యాలెట్ యూనిట్స్ పార్లమెంటు నియోజక వర్గాల, అసెంబ్లి నియోజక వర్గాల వారీగా ఈవిఎమ్ యూనిట్ (బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్) అత్యంత భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచి సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచడం జరిగిందన్నారు. సోమవారం అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు తిరిగి ఆయా యూనిట్స్ సురక్షితంగా ఈ వి ఎమ్ గోడౌన్ తరలించడం జరిగిందన్నారు. వాటిని పార్లమెంటు, అసెంబ్లి సిగ్మెంట్ వారీగా వాటికి కేటాయించినా గదుల్లో భద్రపరచినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ వి ఎమ్ గోడౌన్ పరిశీలించినట్లు తెలియ చేశారు. కలెక్టర్ వెంట ఈవిఎమ్ నోడల్ అధికారి / రాజమండ్రీ ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి , రాజకీయ పార్టీ ప్రతినిధులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవిత సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే రాజప్ప

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలోని స్థానిక మహత్మ గాంది స్కూల్‌లో గల ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ పిల్లలు యొక్క భవిత కేంద్రాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలను పలకరించి భవిత కేంద్రానికి సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి ముందుగా మహత్మా గాంధీ మున్సిపల్ స్కూల్‌లో జరుగుతున్న పిల్లలకు స్టూడెంట్స్ కిట్స్ ఎమ్మెల్యే రాజప్ప చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ప్రదానొపాధ్యాయురాలు ఎం.ఎల్.శివజ్యోతి, కూటమి నాయకులు బొడ్డు ఉదయ్ శంకర్, కందుల కుమార్, విత్తనాల వెంకటరమణ, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 9 అర్జీలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 9 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ఎన్.వెంకటేశ్వరరావు, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ వల్లూరి ఉమా మైదిలి, ఎ.ఎస్.డబ్లూ.ఓ వాణి, ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, స్కిల్ కోఆర్డినేటర్ ఆర్.సివ, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డుకొండ భూమికి పట్టాలు మంజూరు చేసి నిరుపేదలకు పంచి పెట్టాలి : కర్నాకుల

జగ్గంపేట, మేజర్ న్యూస్ : మల్లిసాల,కె.గోపాలపురం గ్రామాలమధ్యలో సర్వే నెంబర్ 353లో 500 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిగా పిలవబడుతున్న అడ్డుకొండ భూమిని కే.గోపాలపురం మల్లిసాల నిరుపేదలకు పంచి పెట్టాలని సోమవారం నాడు జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఈ భూమిపై పోరాటం జరుగుతూనే ఉందని, ఏలేటి కుటుంబీకులు ఈ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ధర్నాలు, రాస్తరోకలు, నిరసనలు, పాదయాత్రలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2002లో అప్పటి జాయింట్ కలెక్టర్ గారు ఈ భూములోకి వచ్చి ఈ భూమిని ప్రభుత్వ పోరంబోకుగా గుర్తించి, అది పేదలకు పంచి పెట్టాలని తీర్మానం చేశారు. కానీ అప్పటి ఎమ్మార్వోలు భూస్వాములో

ఎంగిలి మెతుకులకు, కాసులకు కక్కుర్తి పడి వాళ్ళకే వత్తాసు పలుకుతూ ఆ భూము రికార్డులను వాళ్లకే చందేలాగా తయారు చేశారని ఆయన తెలిపారు. గతంలో ఈ విషయంపై సీసీఎల్ఏ కోర్టులో ఏలేటి గోపాలకృష్ణ అండ్ ఫ్యామిలీ వేసిన రివిజన్ పిటిషన్ని ఇప్పుడు కొట్టి వేసిందని అని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి ప్రభుత్వ పోరంబోకుగా కోర్టు కూడా డిక్లేర్ చేసిందని ఆయన తెలిపారు. ఈ భూముల కోసం నిరుపేదలు అనేక కేసులు, నిర్బంధాలు, గొడవలు ఎదుర్కొన్నారని ఆయన తెలిపారు.

ఆ భూములను పేదలకు దక్కకూడదని ఏలేటి గోపాలకృష్ణ అండ్ ఫ్యామిలీ కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేదలకు భూములు పంచేవరకు ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినాగానీ, రాజకీయ ఒత్తిళ్లకు తలెగ్గేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన టిడిపి ప్రభుత్వ జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు వారు వెంటనే స్పందించి ఈ భూమిపై దృష్టి పెట్టి, రెండు గ్రామాల ప్రజలకు రెండేసి ఎకరాల చొప్పున భూమిని పంచిపెట్టి, పట్టాలు మంజూరు చేయలేని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్, జిల్లా నాయకులు రామలింగేశ్వర రావు, దేసెట్టి సురేష్, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, నారాయణమూర్తి, రెండు గ్రామాల నాయకులు అబ్బులు, పెద్ద, వెంకటేశులు,నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- పాల్గొన్న అదికారులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) మండల ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ ఎం.ఉషారాణి, తహశీల్దార్ ఎస్.శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో జరిగి ంది. ఈ కార్యక్రమానికి ఒక అర్జీ వచ్చినట్లు ఎంపిడిఓ ఎం.ఉషా రాణి తెలిపారు. ఈ అర్జీను త్వరితగతిన పరిష్కరించాలని సంబం ధిత అధికారులను ఎంపిడిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పుష్పాల సూర్యనారాయణ,ఇఓ & పిఆర్‌డి బి.వి.వి.రమణ, ఆర్‌డబ్లూఎస్ జెఇ అప్పలరాజు, ఇరిగేషన్ ఏఇ పి.వీరబాబు, పశువైద్యులు డా.తోట నవీన్, వ్యవసాయాదికారి సంజయ్ కుమార్, ప్రసాద్, హెచ్‌డబ్లూఓ రమేష్, విశాలాక్షి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ, తూనికలు, కొలతలు శాఖాదికారి మోహన్, హౌసింగ్ సిబ్బంది శ్రీరాములు, పలువురు మండల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో డ్రైనేజీ మరమ్మత్తులు చేయిస్తామని జనసేన ఇంచార్జ్ హామీ

గండేపల్లి, మేజర్ న్యూస్ : జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలోని దుర్గమ్మ తల్లి గుడి దగ్గర నుంచి సబ్ స్టేషన్ వరకు డ్రైనేజ్ లేకపోవడం వల్ల వర్షం నీరు, వాడకం నీరు గ్రామంలో నీరంతా రోడ్డుమీదకు వచ్చి నిలిచిపోవడం వల్ల రోడ్డు మొత్తం బురద బురద అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అక్కడ ప్రజలు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్‌కి విన్నవించడం జరిగింది. ఉప్పలపాడు గ్రామ జనసేన నాయకులు మేడిపోయిన శ్రీనుతో కలిసి ఆ రోడ్డును పరిశీలించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎంపీ ద్వారా నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపోయిన శ్రీను, మరిసే రామకృష్ణ, సూరపరెడ్డి నరేష్, సోమరాజు, ఉప్పలపాడు జనసైనికులు పాల్గొన్నారు.

ఏ.పి.బి.ఎస్.ఎస్.ఎస్. అధ్యక్షుడుగా శ్రీకాంత్

కాకినాడ, మేజర్ న్యూస్ : విజయవాడ నగరంలోని సత్యనారాయణపురం కౌతా వారి సత్రంలో ఆదివారం జరిగిన ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (ఏ.పి.బి.ఎస్.ఎస్.ఎస్.) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడుగా మరోసారి జ్వాలాపురం శ్రీకాంత్ ను ఎన్నుకున్నట్లు అర్చక, పురోహిత విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్లపల్లి అయ్యప్ప తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నా మన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మడకశిరకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు వీఎస్ గురుమూర్తి, కోశాధికారిగా కౌతా సుబ్బారావు, అర్చక పురోహిత విభాగ అధ్యక్షునిగా కాణిపాక లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళపల్లి అయ్యప్పలను ఎన్నుకున్నారు.బ్రాహ్మణద్వేషులు కదిరి కృష్ణ, పైలా దాస్ లు సంస్కృతి సంప్రదాయాలు కించపరిచే లా వ్యవహరించి బ్రాహ్మణ మహిళలను అప్రదిష్టపాలు చేస్తున్న వారిరువురుపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఓ తీర్మానం, కూటమి గెలుపునకు కృషి చేసిన బ్రాహ్మణులకు వారి స్థాయిని బట్టి నామినేటెడ్ పదవులు కేటాయించాలని మరో తీర్మానం, తొలి తెలుగు ప్రధాని, అపర చాణుక్యుడు పి.వి. నరసింహారావు చిత్రపటాన్ని అమరావతి అసెంబ్లీ హాలులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేశామన్నారు. అలాగే బ్రాహ్మణ భవన్ నిర్మాణం కోసం అమరావతిలో 2 ఎకరాల స్థలం కేటాయించాలని, కార్పొరేషన్ పునరుద్ధరించి నిధులు కేటాయింపుతోపాటు కార్పొరేషన్ చైర్మన్‌కు కేబినెట్ ర్యాంక్ కల్పించాలని, తెలుగుదేశం ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న మడకశిరకు చెందిన బి.ఎస్.గురుమూర్తికి కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి కేటాయించాలని ఈ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించామని అయ్యప్ప తెలిపారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ

కొత్తపేట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వానపల్లి శివారు వరద ముంపు ప్రాంతాలైన నారాయణ లంక, సత్తెమ్మ లంకల్లో స్థానిక ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ పర్యటించారు. ముంపు బాధితులను కలసి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. రెండు లంక గ్రామాల్లో 191 వరద బాధితుల కుటుంబాలకు 25 కేజీల బియ్యాన్ని ముందస్తు సాయంగా అందజేశారు. అనంతరం మెడికల్, రెవెన్యూ,ఇరిగేషన్ మరియు పోలీసు అధికారులను అప్రమత్తంగా ఉంటూ,వరద బాధితులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వానపల్లి సర్పంచ్ పల్లి భీమరావు,గనిశెట్టి వీరేశ్,తహశీల్దార్ జి.ఏలీషా,ఆర్.ఐ ఏడుకొండలు, పంచాయితీ కార్యదర్శి వి.వి.రామన్, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిథి భోజనం కార్యక్రమం

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఆదేశాను సారం తిథి భోజనం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ హై స్కూల్ వేట్లపాలెంలో పాఠశాలలో టీచర్ రామలక్ష్మి విరాళాలుగా 613 విద్యార్థులందరికీ కాజను పాఠశాల చైర్మన్ సత్యనారాయణ ఉల్లి చెట్నీ ను విద్యార్థులకు అంద చేసిరి. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ చౌదరీ , ఎంపీపీ సత్తిబాబు ,పిసి చైర్మన్ సత్యనారయణ మెంబెర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అనురాధ ,స్టాఫ్ వీరభద్ర రావు గారు, నాగేశ్వరరావు, ఎం ఈ ఓ 2 పి.పుల్లయ్య సామర్లకోట మండలము హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ మరియు బ్యాగ్ మొదలగు స్టూడెంట్స్ కిట్స్‌ను అందించడం జరిగినది అని చెప్పారు.

బదిలీపై వెళ్లిన పెరవలి తాసిల్దార్ డి.సుధకు ఘనంగా వీడ్కోలు పలికిన వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది

పెరవలి, మేజర్ న్యూస్ : ఎలక్షన్ డ్యూటీ నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం వచ్చిన తహసీల్దార్ డి.సుధ జులై 28వ తేదీ ఆదివారం సాయంత్రం ఏలూరు జిల్లాకి వెళ్లుటకు రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా జులై 29వ తేదీ సోమవారం ఉదయం బదిలీపై వెళ్లిన తాసిల్దార్ డి సుధను పెరవలి మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని ఏఎస్ఓ వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పెరవలి మండల విఆర్వోలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన తాసిల్దార్ డి సుధ మాట్లాడుతూ పెరవలి మండలం ప్రశాంతమైన చక్కటి మండలము అని ఇక్కడ పని చేసింది కొద్ది కాలమైనా ఇక్కడ వారందరూ తనకు సహకరించిన తీరు తన జీవితాంతం గుర్తుంటుందని అన్నారు.

కలెక్టరేట్ మీ కోసంలో 114 అర్జీలు

- సమస్యల పరిష్కారం కోసం సమన్వయం ఉండాలి
- కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు ఆయా సమన్వయ శాఖల అధికారులతో సమస్యల పరిష్కారం కోసం పరస్పరం చర్చించుకోవడానికి ఒక చక్కటి వేదిక అని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన "పి.జి.ఆర్.సి"లో ప్రజల నుంచి కలెక్టర్, ఇతర అధికారులు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను పరిష్కారం కోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయం చేసుకుంటూ ఒకరితో ఒకరు మాట్లాడుకుని వాటి పరిష్కారం కోసం చక్కటి వేదిక అన్నారు. సోమవారం మొత్తం ప్రజల నుంచి 114 అర్జీలు తీసుకోవడం జరిగిందని, ఆన్లైన్‌లో 108, ఆఫ్ లైన్‌లో 6 అర్జీలు నమోదు చేసినట్లు తెలిపారు. రెవిన్యూ 43, పంచాయతీ రాజ్ - 20 , హోం (పోలిస్) 12 , హౌసింగ్ 6 , ఇతర శాఖలకు చెందిన 33 అర్జీలు అందాయి.

ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ ప్రక్రియ పర్యవేక్షణ ఆర్డీవోలు నిర్వర్తించాలి

- ఆగస్ట్ నెలలో 2,40, 595 ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఇంటింటికి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి - కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఆగష్టు 2024 నెల పెన్షన్ పంపిణి ప్రక్రియను ఆగస్టు 1వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. సోమవారం ఉదయం ఎంపిడివో లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశాలు జారీ చేస్తూ, జిల్లాలో 2,40,595 మందికీ రూ.102,54,77,500 ల పింఛన్ల పంపిణీని చెయ్యాల్సి ఉందన్నారు. ఆగస్టు ఒకటవ తేదీ మొదటి రోజే 99% పంపిణీ పూర్తికావలన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే రెండో రోజు పంపిణీ చేయాల్సి ఉంటుంది. పంపిణీ సమయము పొడిగింపు ఇవ్వడం జరగదని పేర్కొన్నారు. ఆగస్ట్ 1 , 2 తేదీల్లో పెన్షన్ పంపిణీపై అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం , బీట్ ఆఫ్ టామ్ టామ్, బహిరంగ ప్రదేశాల్లో ఆడియో రికార్డింగ్ ప్లే చేయడం , సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,200 మంది సిబ్బంది ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయనుండగా అందులో సచివాలయ సిబ్బంది 3,900 మంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు 300 మంది ఉన్నట్లు తెలిపారు. పెన్షన్ పంపిణీ చేసే సిబ్బందికి 50 నుంచి 90 మంది పెన్షన్దారులను మ్యాప్ చెయ్యడం జరిగిందన్నారు. నగదును 31 న ఉపసంహరించుకుని గత నెల మాదిరిగా ఒకటవ తేదీ ఉదయం 5.00 గంటల నుంచే పంపిణీ చేపట్టి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల సొమ్ము పూర్తి గా అందచెయ్యలన్నారు. ఆగస్టు 2వ తేదీన చెల్లింపు పూర్తయిన తర్వాత, చెల్లించని మొత్తాన్ని రెండు రోజుల్లోపు 'సేర్ప్'కి తిరిగి చెల్లించాల్సి ఉందన్నారు. చెల్లించని పింఛన్లన్నింటికీ చెల్లించని కారణాలు సంక్షేమ సహాయకులు 5వ తేదీన లేదా అంతకు ముందు ఆన్లైన్ నందు తప్పనిసరిగా పొందుపరచాలన్నారు. గతములో ఉపయోగించిన సిబ్బందినే ఉపయోగించు కొవాలని, అవసరమైన చోట కొత్త వారిని గుర్తించి శిక్షణ ఇవ్వవలసి ఉందన్నారు. ఫింఛనుల లబ్దిదారులకు ఎన్టీయార్ భరోసా ఫింఛను బట్వాడా ప్రతి ఒక్క లాబ్ధిదారునికి అంద చెయ్యాలని తెలియచేసారు.

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పంతం, కటకంశెట్టి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను సోమవారం ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీని ఘనంగా సత్కరించారు.

కూటమి ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత - ఎమ్మెల్యే రాజప్ప

పెద్దాపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సోమవారం పెద్దాపురం పట్టణ పరిధిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థినిలకు స్టూడెంట్స్ కిట్స్ (శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ) పంపిణీ కార్యక్రమం డివైఇఓ ఎన్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయరు, ఎంపిపి పెంకే సత్యవతిలు పాల్గొన్నారు. ఈ సందర్భ:ంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రంలో ఇంజనీరింగ్, వైద్య కళాశాలలను ప్రారంభించేందుకు కృషి చేయడం జరుగుతుందని, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆశక్తి కనబరచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి తూతిక రాజు, జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, ఎంపిడిఓ ఉషారాణి, ఎంఇఓలు ప్రభాకర శర్మ, వి.ఆర్.కె.చౌదరి, ప్రధానొపాధ్యాయులు, పిసి కమిటి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజప్ప చేతుల మీదుగా స్టూడెంట్స్‌కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న 'తలాటం దంపతులు'

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణానికి చెందిన శ్రీ గంగా హెచ్‌పిగ్యాస్ అధినేత తలాటం గంగాధరరావు, అనంతలక్ష్మీ దంపతులు శ్రీ మరిడమ్మ అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ మరిడమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా గత 15 ఏళ్ళ నుండి ఆషాడ మాసంలో దర్శించుకోవడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్నట్లు తలాటం దంపతులు తెలిపారు.

స్కూల్ విద్యార్థులకు స్వీట్స్, పండ్లు పంపిణీ

కొత్తపేట, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి పోషన్ కార్యక్రమంలో భాగంగా జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తపేట బాయ్స్ హై స్కూల్‌లో విద్యార్థులకు స్వీట్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం ఆర్.రామకృష్ణ మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ కార్యక్రమం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రోజూ ఏర్పాటు చేసే భోజనం కాకుండా డోనర్స్ తో స్వీట్స్, పండ్లు ఇవ్వమని కోరగా కొత్తపేట కు చెందిన జితేంద్ర సేవా ఫౌండేషన్ స్పందించి 380 మంది విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ మట్టపర్తి జితేంద్ర కుమార్,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్,సేవా ఫౌండేషన్ సభ్యులు గంగమళ్ళ రాజు,బొక్కా కిరణ్ బాబు,షేక్ అబ్దుల్ సత్తార్,బి.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

సామర్లకోట, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి పుస్తకాలు బ్యాగులు నోట్ బుక్స్ తదితర సామాగ్రిని అందజేయడం జరుగుతుందని విద్యార్థులు అందరూ చదువులో ప్రగతి సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలుగుదేశం నాయకులు మరియు మున్సిపల్ కౌన్సిలర్ బలుసు వాసు పేర్కొన్నారు. సోమవారం సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు కె ప్రసూన ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పాలికి కుసుమ చంటిబాబు, తెలుగుదేశం నాయకులు దాట్ల శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అందుగుల జార్జ్ చక్రవర్తి, గొల్లపల్లి కామరాజు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో సంయుక్తంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ, అంతర్జాతీయ పులుల దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ మరియు అంతర్జాతీయ పులుల దినోత్సవం సంయుక్తంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి పరిరక్షణ, వన్యమృగ పరిరక్షణ దినోత్సవాలు స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ బృందాన్ని అభినందించారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ మనందరి భాధ్యత. ప్రస్తుతం అటవీ నిర్మూలన వంటి అసహజ చర్యలు ఎక్కువ అవటం వల్ల పులులు సహజ ఆవాసాలను కోల్పోతున్నాయి. వన్య మృగాల సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచాలని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. అలాగే ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కళాశాల అవరణలలో మొక్కలలను నాటే కార్యక్రమం చేపట్టినట్టు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటి కలెక్టర్, చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ సెట్‌రాజ్, ఎ.వి.యన్.యస్. మూర్తి మాట్లాడుతూ 'ది లాస్ట్ లీఫ్' అనే ఒక కథను విద్యార్థినులకు వివరించి దాని నుంచి పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే కళాశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత అని విద్యార్థినులకు తెలియజేశారు.

వృక్షాలను, వన్యప్రాణులను రక్షించుకోవటం మనందరి కర్తవ్యం అని అలాగే అటవీ నిర్మూలన వలన కలిగే నష్టాలను, నివారణ మార్గాలను విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. నాగ శ